క్లుప్తంగా

ప్రభుత్వం ఆదుకుంటుంది

మోతె: అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆర్టికల్చర్ అధికారిని అనిత అన్నారు. సోమవారం మోతె, సిరికొండ, నామవరం, రాఘవాపురం గ్రామాల్లో కాయలు నేలరాలిన మామిడి తోటలను పరిశీలించి మాట్లాడారు. రైతుల నుంచి సేకరించిన వివరాల నివేదికను ఉన్నతధికారులకు అందజేస్తామన్నారు. వీరి వెంట ఏఈఓ ప్రియాంక, రైతులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి

అనంతగిరి: అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి కోరారు. సోమవరం మండలంలోని చనుపల్లి గ్రామంలో పంటపొలాలు, కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు కల్వకుంట్ల భిక్షం, గోపతి గోపయ్య, గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో విద్యుత్‌లైన్‌లకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలు తొలగిస్తున్నందున మంగళవారం పట్టణం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ రాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అంబేడ్కర్ కాలనీ, రెడ్డి బజార్, గాంధీ పార్క్, పీర్ల కొట్టం, తిలక్ నగర్, లింగగిరి రోడ్ ఏరియాలలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అవిజ్ఞకు చోటు



నడిగూడెం: మండల కేంద్రానికి చెందిన వారణాసి లక్ష్మీనారాయణ–స్రవంతి దంపతుల కుమార్తె చిన్నారి అవిజ్ఞ హైదరాబాద్‌లో ఈనెల 12న నిర్వహించిన అన్నమాచార్య కీర్తనల ప్రదర్శనలో 108 పాటలను 18 నిముషాల్లో పాడి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. దీంతో చిన్నారికి ప్రశంసాపత్రం, మెమోంటో అందించారు. అవిజ్ఞ ప్రస్తుతం నడిగూడెంలో మూడో తరగతి చదువుతోంది.

దోపిడీ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి



నిర్వాహకులతో మాట్లాడుతున్న నారాయణ

అనంతగిరి: రైతులను దోపిడీ చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అనంతగిరి, అమీనాబాద్, త్రిపురవరంలో ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులు, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు వెంకటేష్ బాబు, షేక్ యాకూబ్, దాట్ల రామస్వామి, రైతులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సమ్మె

కోదాడరూరల్ : పార్‌బాయిల్డ్, రైస్ మిల్లుల్లో పనిచేస్తునన హమాలీలు, డ్రైవర్లకు వేతనాలు పెంచాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి సమ్మె చేస్తున్నట్లు ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఏఐటీయుసీ కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘ అనుబంధ సంఘాల హమాలీలు, డ్రైవర్ యూనియన్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పోతు రాజు సత్యనారాయణ, రాఘవులు, బాబు, సైదా, కోటేశ్వరరావు, రాంబాబు, శ్రీనివాస్, నాగుల్, సుధాకర్, మీరా, లతీఫ్ ఉన్నారు.

గ్రూప్-1 ర్యాంకర్‌కు సన్మానం



నవీన్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : గ్రూప్–1 ఫలితాల్లో 210 ర్యాంకు సాధించిన హుజూర్‌నగర్‌కు చెందిన యరగాని గుర్వయ్య కుమారుడు నవీన్‌గౌడ్‌ను సోమవారం స్థానికంగా సీపీఎం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, నాయకులు దుగ్గి బ్రహ్మం, వి.సైదులు, పి.హుస్సేన్, శీలం శ్రీను, వెంకటనారాయణ, వీరయ్య, వెంకటి, వేణు తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద డాక్టర్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులకు సోమవారం విద్యుత్ డీఈలు వెంకట కిష్టయ్య, శ్రీనివాస్‌లు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడీఈలు వెంకన్న, రామా నాయక్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వినోద్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను సోమవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

\- సాక్షి నెట్‌వర్క్



కోదాడరూరల్ : గణపవరంలో..



కోదాడ పట్టణంలోని శకుంతల థియేటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, కాంగ్రెస్ నాయకులు తదితరులు



హుజూర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య తదితరులు



కోదాడ : బొడ్రాయి సెంటర్‌లో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



మునగాలలో నివాళులర్పిస్తున్న అధికారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు



కోదాడ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న క్రీడాకారులు తదితరులు



చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో..



కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



అనంతగిరిలో..



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో..



మఠంపల్లి : రఘునాథపాలెంలో మాట్లాడుతున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



నేరేడుచర్ల : కల్లూరులో రక్తదానం చేస్తున్న అంబేడ్కర్ యూత్ సభ్యులు



హుజూర్‌నగర్‌లో అంబేడ్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



చింతలపాలెంలో దుప్పట్ల పంపిణీలో మాట్లాడుతున్న కోదాడ రూరల్ సీఐ రజిత



పాలకవీడులో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నడిగూడెంలో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్ నాయకులు



మునగాలలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..



మఠంపల్లి : హనుమంతులగూడెంలో రక్తదానం చేస్తున్న అంబేడ్కర్ యూత్ సభ్యులు



నేరేడుచర్లలో నివాళులర్పిస్తున్న కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి తదితరులు



మోతె ఎంపీడీఓ కార్యాలయంలో..



చిలుకూరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఘనంగా శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

మఠంపల్లి: మండలంలోని గుండ్లపల్లిలో నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాల్లో భాగంగా చివరి రోజైన సోమవారం శ్రీస్వామి వారి 22అడుగుల ఎత్తు గల ఏకశిలా విగ్రహాన్ని యాజ్ఞికులు, అర్చకులు ఘనంగా ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, గ్రామ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, బొప్పిమహాలక్ష్మి పాల్గొన్నారు.

కార్యకర్తలను ఆదుకుంటాం



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చాట్ల మధు తండ్రి ముత్తయ్య, కుశనపల్లి కిరణ్ తండ్రి కుశనపల్లి రామచంద్రు ఇటీవల మృతిచెందడంతో సోమవారం వారి కుటంబాలను కలిసి పరామర్శించి మాట్లాడారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, ఏలూరి వెంకటేశ్వరరావు, కోట రాంరెడ్డి,కోడి లింగయ్య, సురేందర్‌రెడ్డి, కోటేష్, కాంపాటి దిలీప్, ప్రభంజన్, ఉప్పలయ్య ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే 'భూభారతి'

కోదాడరూరల్ : భూ సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను తీసుకొచ్చిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. సోమవారం కోదాడ మండలం కాపుగల్లు రైతు వేదికలో భూ భారతి పోర్టల్ ప్రారంభం సందర్భంగా సీం రేవంత్‌రెడ్డితో నిర్వహించిన జూమ్ మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. కార్య క్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, పీఏసీఎస్ చైర్మన్‌లు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నంబూరి సూర్యం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతరాంరెడ్డి, ఏఓ రజిని, ఏఈఓలు ఉన్నారు.

మఠంపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన భూభారతి పోర్టల్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని మఠంపల్లిలోని రైతు వేదికలో సోమవారం అధికారులు, రైతులు వీక్షించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ బానోతుబాబునాయక్, నాయకులు, రైతులు బచ్చలకూరి బాబు, సింగారపు సైదులు, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ కూర్పులో అంబేడ్కర్ కృషి ఎనలేనిది



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నలమాద పద్మావతి



గరిడేపల్లి : రాయినిగూడెంలో మాట్లాడుతున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ: కుల, మత రహిత సమాజ నిర్మాణంతోపాటు రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కృషి ఎనలేనిదని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కోదాడలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు దక్కేలా అంబేడ్కర్ రాజ్యాంగ రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ, చింతా బాబు, కత్తి వెంకటేశ్వర్లు, ఏపూరి రాజు, కాంపాటి శ్రీను, పారా సీతయ్య, సత్యబాబు, గాలి శ్రీనివాస్, ఓరుగంటి ప్రభాకర్, ముత్యాలు, గంధం యాదగిరి, గంధం పాండు, ముస్తాఫా, యాతాకుల జ్యోతి, మధు బాబు, విజయ్‌బాబు, బాగ్దాద్, పెండెం వెంకటేశ్వర్లు, పాలూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం అంబేడ్కర్

గరిడేపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరికీ ఆదర్శమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో సోమవారం మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆమె ఆవిష్కరించారు. పొనుగోడు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో సామల శివారెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాజీగౌడ్ కటకం రమేష్, కడప దేవాదానం, గుర్రం జయమ్మ, చామకూరి రజిత, బచ్చలకూరి కృష్ణ, చాంద్‌మియా, సందీప్, పరమేష్, ఎం.సైదులు, కటకం గోపయ్య, మీసాల యోహాన్, నేలపట్ల వెంకటేశ్వర్లు, అమరారపు కరుణాకర్, కడప పెంటయ్య పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

హుజూర్‌నగర్ : అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని అగ్నిమాపక కేంద్రంలో సిబ్బందితో కలిసి అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మ్యాన్‌లు రవి బాబు, దేశ్యా, ఫైర్ సిబ్బంది నగేష్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రామారావు, జి.సైదులు, వై.సైదులు పాల్గొన్నారు.

మఠంపల్లి, మేళ్లచెరువు, పాలకవీడు : మఠంపల్లి సమీపంలోని సాగర్, మేళ్లచెరువులోని మైహోం, పాలకవీడులోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమల్లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పరిశ్రమల అధికారులు, సిబ్బంది జూపల్లి రంజిత్‌రావు, శ్రీనివాసరావు, ఎంవీ.రమణమూర్తి, సాంబశివరావు, శ్రీనివాసరాజు, నాగమల్లేశ్వరరావు, పీఎస్.రావు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలి

కోదాడ: జార్జిరెడ్డి ఆశయసాధనకు ప్రతిఒక లౌకికవాది కృషి చేయాలని ప్రజాచైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని కోరారు. సోమవారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి, జార్జిరెడ్డి వర్ధంతి కార్యక్రమాలకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి, బడుగుల సైదులు, రామనర్సయ్య, డీఎన్.స్వామి, భిక్షం, జీఎల్ఎన్.రెడ్డి, హరికిషన్, రాఘవరెడ్డి, అప్పిరెడ్డి, బాబునాయక్, బాబు,రాధాకృష్ణ, మస్తాన్, దుర్గాప్రసాద్, నరసింహారావు, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

ఈదురుగాలులతో దెబ్బతిన్న పంటలు

- తోటల్లో రాలిన మామిడికాయలు
- నేలకొరిగిన వరిపొలాలు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం



అనంతగిరి : కిష్టాపురంలో నేలకొరిగిన వరిపైరు



కాపుగల్లులో కూలిన మామిడి చెట్లు



మునగాల : బరాఖత్‌గూడెంలో తడిసిన ధాన్యం

మునగాల, చిలుకూరు, అనంతగిరి, కోదాడరూరల్, నడిగూడెం, హుజూర్‌నగర్ రూరల్: కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఈదురుగాలులతో కూడిన వర్షానికి పలు గ్రామాల్లో వరిపొలాలు దెబ్బతిన్నాయి. ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఇళ్ల ప్రహరీలు కూలాయి. రైతుల పొలాలు, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. మామిడి తోటల్లో కాయాలు రాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

- మునగాలలో అర్ధరాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బరాఖత్‌గూడెంలో కొనుగోలు కేంద్రంలో సుమారు 100టన్నుల ధాన్యం తడిసి ముద్దయింది. కాగా సోమవారం తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఏఓ బుంగా రాజు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.
- చిలుకూరు మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి చిలుకూరుతో పాటు బేతవోలు, చెన్నారిగూడెం, ఆచార్యులగూడెం, జెర్రిపోతులగూడెం, దూదియాతండ, సీత్లాతండా, నారాయణపురం గ్రామాల్లో వరిపొలాలు నేలకొరిగి వడ్లు తడిశాయి.
- అనంతగిరి మండలంలో భారీ వడగండ్ల వాన కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. మండలవ్యాప్తంగా సుమారు 426 ఎకరాలు వరి పంట నష్టం జరిగినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గోండ్రియాల, లకారం, శాంతినగర్, మొగలాయికోట, కిష్టాపురం, పాలారం, చనుపల్లి, త్రిపురవరం, వాయిలసింగారంలో సుమారు 500 ఎకరాల మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. చెట్లు విరిగి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి.
- హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం, బూరుగడ్డ, అమరవరం గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన అకాల వర్షానికి పలు కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యం తడిసింది. వరిపైర్లు నేలవాలాయి. కొనుగోళ్ల ఆలస్యమవుతుండడంతో అకాల వర్షాలకు కేంద్రాల్లో ధాన్యం తడుస్తుందని, దీంతో తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని, వేపలసింగారం గ్రామానికి చెందిన రైతు ముడెం అప్పిరెడ్డి, బూరుగడ్డకు చెందిన రైతు గువ్వల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు
- కోదాడరూరల్ మండలం కాపుగల్లు, రెడ్లకుంట, గణపవరం, తొగర్రాయి, నల్లబండగూడెం, రామిరెడ్డిపాలెం గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన భారీ ఈదురుగాలుల వర్షానికి 260 మంది రైతులకు చెందిన 537 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు అంచనా వేశారు. 70 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకోవాలని ఆయా గ్రామాల నాయకులు కోరారు.
- నడిగూడెం మండలం రామాపురం, తెల్లబెల్లి, రత్నవరంచ త్రిపురవరంతో పాటు పలు గ్రామాల్లో మామిడి చెట్లతో పాటు, వరిపొలాలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన తమకు పరిహారం అందజేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

నేరేడుచర్ల: మండలంలోని చిల్లేపల్లి గ్రామానికి చెందిన వట్టే నాగరాజు పది రోజుల క్రితం మరణించాడు. దీంతో అతని టెన్త్ క్లాస్‌మేట్స్ సోమవారం మృతుడి కుటుంబాన్ని కలిసి రూ.24 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రావుల రాజు, ఎం. రామకృష్ణ, ఎం.సైదులు, కె. సైదులు, ఇ.నాగరాజు, గంగరాజు తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం

నడిగూడెం: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం నడిగూడెంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కొమ్ము రమేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నోసిన లావణ్య, అంజి, థామస్, గురుస్వామి, నరేష్, వెంకటేశ్వర్లు, నరేష్, జేజిబాబు, వీరేందర్ ఉన్నారు.

నాలుగు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపైన..



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి: మండలంలోని గడ్డిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 1982–83 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు నలభై వసంతాల తర్వాత సోమవారం ఆ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తరగతి గదుల్లోని గత స్మృతులను నెమరవేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రామినేని సత్యం, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.